# కోవిడ్-19 వ్యాక్సిన్ భద్రత: తెలుసుకోవలసినది ఏమిటి

Vaccinate WA
CovidVaccineWA.org

## ఈ వ్యాక్సిన్లు సురక్షితమైనవి

అమెరికాలోని మన వద్ద ఉన్న కోవిడ్-19 వ్యాక్సిన్లు అమెరికా చరిత్రలోనే అత్యంత తీవ్రమైన భద్రతాపరమైన పర్యవేక్షణకు గురియైనవి[1]. అన్ని వ్యాక్సిన్‌లు కూడా U.S. Food and Drug Administration (FDA, యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ద్వారా పూర్తి ఆమోదాన్ని లేదా అత్యవసర ఉపయోగానికి అధికారాన్ని పొందాయి—అంటే FDA ఎలాంటి తీవ్రమైన భద్రతా ఆందోళనలు కనుగొనలేదని అర్థం.

ఈ వ్యాక్సిన్‌లను ప్రజానీకానికి ఇస్తున్నందున వాటి భద్రత, ప్రభావశీలతలను పర్యవేక్షించడం కొనసాగుతూనే ఉంటుంది. భద్రతాపరమైన సమస్యలు ఏవైనా వస్తే, వెంటనే వాటిని గుర్తించే పలు వ్యవస్థలు అమెరికాకు ఉన్నాయి.

## వ్యాక్సిన్ పనిచేస్తుంది

కొన్ని వ్యాక్సిన్‌లు మిగతా వాటికంటే మంచివి అనిపించేలా చేసే సమాచారాన్ని మీరు చూసి ఉండవచ్చు. అందుబాటులో ఉన్న అన్ని వ్యాక్సిన్‌లు కోవిడ్-19కు వ్యతిరేకంగా అత్యంత సమర్థవంతమైనవేనని క్లినికల్ ట్రయల్స్‌తెలిపాయి. వ్యాక్సిన్‌ల మధ్య తేడాలను బేరీజు వేసి చూడడం కష్టం. ఎందుకంటే వాటిని వేరు వేరు కాలాలు, స్థలాలలో పరీక్షించారు. కొన్నిటిని కోవిడ్-19కు సంబంధించిన భిన్నమైన స్ట్రెయిన్‌లకు వ్యతిరేకంగా సైతం పరీక్షించారు.

మీరు పూర్తిగా వ్యాక్సిన్‌ను వేయించుకున్నా, కోవిడ్-19 సోకే అవకాశం ఉంది, కాకపోతే మీరు జబ్బుపడటం లేదా ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఏర్పడటం జరగకపోవచ్చు. కోవిడ్-19 వలన **తీవ్రంగా** జబ్బుపడటాన్ని నివారించడంలో ఈ వ్యాక్సిన్లు కనీసం 85 శాతం సమర్థతను కలిగి ఉన్నాయని అధ్యయనాలు తెలిపాయి. ఈ వ్యాక్సిన్లు చాలా మందిలో **ఎలాంటి** కోవిడ్-19 లక్షణాలు కనిపించకుండా నివారించాయి కూడా:

- Johnson & Johnson (Janssen), 74 శాతం
- Pfizer-BioNTech, 95 శాతం
- Moderna, 94 శాతం

## సైడ్ ఎఫెక్ట్స్ సామాన్యమైనవే

వ్యాక్సిన్ వలన మీకు కోవిడ్-19 రావడం జరగదు అయితే, ఇతర వ్యాక్సిన్‌ల వలెనే, మీకు కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కలగువచ్చు. ఇవి వ్యాక్సిన్ పనిచేస్తున్నదని తెలిపే సూచనలు. రెండు డోసుల వ్యాక్సిన్‌ల విషయంలో, రెండవ డోస్ తీసుకున్న తరువాత సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా ఉండవచ్చు. సాధ్యమైతే, డోస్‌ను వేయించుకున్న తరువాత ఒకటి లేదా రెండు రోజులు విశ్రాంతి తీసుకోవడానికి, కోలుకోడానికి సమయాన్ని కేటాయించుకోండి. రెండు డోసులు అవసరమయ్యే కోవిడ్-19 వ్యాక్సిన్‌ల విషయంలో, ఖచ్చితంగా మీరు రెండవ డోస్‌ను కూడా తీసుకున్నారని నిర్ధారించుకోండి. మీరు రెండవ డోస్‌ను తీసుకున్న తరువాత రెండు వారాల వరకు మీకు పూర్తి రక్షణ లభించదు.

### మీకు ఇంజక్షన్ ఇచ్చిన చేతిపైన:

- నొప్పి
- ఎర్రబడటం
- వాపు రావడం



### మీ శరీరం అంతటా:

- అలసట
- తల నొప్పి
- కండరాల నొప్పి
- చలి
- జ్వరం
- వికారంగా అనిపించడం



[1] Centers for Disease Control and Prevention, "Safety of COVID-19 Vaccines (కోవిడ్-19 వ్యాక్సిన్‌ల భద్రత)". మార్చి 25, 2021, ఆన్‌లైన్‌లో లభ్యమయ్యేది ఇక్కడ: https://www.cdc.gov/coronavirus/2019-ncov/vaccines/safety/safety-of-vaccines.html.

## అలర్జిక్ ప్రతిచర్యకు సంకేతాలు

వ్యాక్సిన్ వలన అలర్జిక్ ప్రతిచర్యలు రావడం చాలా అరుదే, కానీ అలా జరగవచ్చు. మీరు వ్యాక్సిన్ వేయించుకున్న తరువాత కనీసం 15 నిమిషాల పాటూ మీకు ఏమైనా అలర్జిక్ ప్రతిచర్య వస్తుందేమోనని క్లినిక్ వారు గమనిస్తారు. అలాంటి వాటికి స్పందించి, మీకు సహాయం అందించడానికి వారు శిక్షణను పొందినవారు.

క్లినిక్‌ను వదిలి వెళ్లిన తరువాత మీకు అలర్జిక్ ప్రతిచర్య ఏదైనా వస్తే, 911కు కాల్ చేయండి. అలర్జిక్ ప్రతిచర్యకు సంకేతాలు ఇవి: శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మీ ముఖం, గొంతు వాయడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మీ శరీరమంతా బాగా దద్దుర్లు రావడం, కళ్లు తిరగడం, నిస్సత్తువ ఆవహించడం.

## ఏదైనా భద్రతాపరమైన సమస్యలు ఏవైనా వుంటే వాటిని గమనించడంలో మాకు తోడ్పడండి

సైడ్ ఎఫెక్ట్స్ ఏవైవా ఉంటే నివేదించడం కోసం V-safe కు సైన్ అప్ చేయండి: vsafe.cdc.gov. మీరు భాగస్వాములు కావడం, వ్యాక్సిన్‌లను అందరికి సురక్షితమైనవిగా ఉంచడంలో మాకు తోడ్పడుతుంది.

మీరు లేదా మీకు వ్యాక్సిన్‌ను అందించేవారు తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్‌ను the Vaccine Adverse Event Reporting System (VAERS, వ్యాక్సిన్ల తీవ్ర దుష్ప్రభావ ఘటనను నివేదించే వ్యవస్థ) నివేదించవచ్చు. ఈ ధోరణులను లేదా సంభవించగల సమస్యలను FDA, Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్), Washington State Department of Health (DOH, వాషింగ్టన్ రాష్ట్ర ఆరోగ్య శాఖ) లు VAERS ను ఉపయోగించి గమనిస్తాయి.

మీరు మీ నివేదికను vaers.hhs.gov వద్ద సమర్పించవచ్చు.

## పలు జాతులు, తెగల ప్రజలు ఈ ట్రయల్స్‌లో పాల్గొన్నారు

శాస్త్రవేత్తలు ప్రతి వ్యాక్సిన్‌ను పదుల వేల మందిపై పరీక్షించి చూసారు.







[2]Food and Drug Administration. "FDA Briefing Document: Pfizer-BioNTech COVID-19 Vaccine", Vaccines and Related Biological Products Advisory Committee (వ్యాక్సిన్లు, సంబంధిత జీవసంబంధమైన ఉత్పత్తుల సలహా కమిటీ) సమావేశం. డిసెంబర్ 10, 2020, ఆన్‌లైన్‌లో లభ్యమయ్యేది ఇక్కడ: https://www.fda.gov/media/144245/download.
[3]Food and Drug Administration. "FDA Briefing Document: Janssen Ad26.COV2.S Vaccine for the Prevention of COVID-19", Vaccines and Related Biological Products Advisory Committee సమావేశం. ఫిబ్రవరి 26, 2021, ఆన్‌లైన్‌లో లభ్యమయ్యేది ఇక్కడ: https://www.fda.gov/media/146217/download.
[4]Food and Drug Administration. "FDA Briefing Document: Moderna COVID-19 Vaccine", Vaccines and Related Biological Products Advisory Committee సమావేశం. December 17, 2020, ఆన్‌లైన్‌లో లభ్యమయ్యేది ఇక్కడ: https://www.fda.gov/media/144434/download.



వ్యాక్సిన్ పిల్లలు, గర్భవతి అయిన మహిళలు, మరియు అంతర్లీన వైద్య పరిస్థితులతో ఉన్న వ్యక్తులకు సురక్షితమైనది. ఎక్కువమంది వ్యక్తులు వ్యాక్సిన్లు వేయించుకోవడం వల్ల, భద్రత మరియు దుష్ప్రభావాలపై మేం మరింత డేటాను పొందుతున్నాం. కోవిడ్-19 వ్యాక్సిన్లు సురక్షితమైనవి, తీవ్రమైన దుష్ప్రభావాలు అరుదైనవి అని డేటా చూపుతోంది.

## వ్యాక్సిన్ వేయించుకోవడం గురించి మీకు ఏవైనా ఆందోళనలు ఉంటే ఆరోగ్య సేవలు అందించేవారితో లేదా క్లినిక్‌లోని వర్కర్లతో మాట్లాడండి.



### అలర్జీలు

- Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) వ్యాక్సిన్లోని ఏదైనా పదార్థానికి అలర్జిక్గా లేని ఎవరికైనా వ్యాక్సిన్ని సిఫారసు చేస్తోంది.
- వ్యాక్సిన్‌లో ఉండే పాలిథిలిన్ గ్లైకాల్ (PEG) లేదా పాలిసోర్బేట్ అని పిలిచే కొవ్వు పదార్థాలు కోవిడ్-19 వ్యాక్సిన్ల వలన కలిగే అలర్జిక్ ప్రతిచర్యలకు కారణమని తరచుగా భావించడం జరుగుతుంది.
- ఆహారం వంటి పదార్థాలలో కనిపించే సామాన్యమైన అలర్జెన్లు ఏవీ ఈ వ్యాక్సిన్‌లలో లేవు, కాబట్టి కోవిడ్-19 వ్యాక్సిన్ వేయించుకునేటప్పుడు ఇతర అలర్జీలు చాలా వాటి గురించిన ఆందోళన ఉండదు. ఉదాహరణకు, ఈ వ్యాక్సిన్‌లు అండాలు లేనివి, లాటెక్స్ లేనివి, ప్రిజర్వేటివ్‌లు లేనివి.

### నైతికపరమైన అంశాలు

కోవిడ్-19 ఈ వ్యాక్సిన్లలోని పదార్థాలు సురక్షితమైనవి, వ్యాక్సిన్లు పని చేయడానికి అవసరమైనవి. Johnson & Johnson వ్యాక్సిన్‌లోని ఒక తునక లేబరేటరీలో వృద్ధిచేసిన కణాల నమూనాలతో తయారుచేసినది. ఆ కణాలు నిజానికి 35 ఏళ్ల క్రితం ఎంపిక ద్వారా జరిగిన గర్భవిచ్ఛిత్తి వలన లభించినవి. చికెన్ పాక్స్, రుబెల్లా, హెపాటిటిస్ ఎ సహా అనేక ఇతర వ్యాక్సిన్‌లు కూడా ఇదే పద్ధతిలో తయారుచేసినవే. ఈ వ్యాక్సిన్‌లలో దేనిలోనూ మనవ కణాలు (పిండ కణాలు సహా), కోవిడ్-19 వైరస్, లాటెక్స్, ప్రిజర్వేటివ్స్ లేదా ఏ జంతు సంబంధమైన ఉత్పత్తులు లేదా జెలటిన్ లేవు. ఈ వ్యాక్సిన్‌లు అండాలలో వృద్ధి చెందినవి కావు, అండ సంబంధమైన పదార్థాలను కలిగినవి కావు.

### వైద్యపరమైన సమస్యలు

- కోవిడ్-19 వ్యాక్సిన్‌లు వైద్యపరమైన సమస్యలు ఉన్నవారి విషయంలో కూడా అంతే సురక్షితమైనవని, సమర్థవంతమైనవని అధ్యయనాలు తెలిపాయి. ఈ వ్యాక్సిన్‌లలో ప్రతిదాని ట్రయల్స్‌లో పాల్గొన్నవారిలో ఇరవై నుంచి 45 శాతం ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బు, కాలేయ వ్యాధి, హెచ్ఐవి వంటి వైద్య సమస్యలు ఉన్నవారు.
- బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థ లేదా ఆటోఇమ్యూన్ సమస్యలున్న వారి విషయంలో మన వద్ద ఉన్న భద్రతా సమాచారం పరిమితమైనది. అయినా ఈ బృందాలకు చెందినవారు కోవిడ్-19 సోకితే తీవ్రంగా జబ్బుపడే ప్రమాద భయం అధికంగా ఉన్నందువలన CDC వారికి కూడా వ్యాక్సిన్‌ను సిఫార్సు చేస్తున్నది.
- గర్భధారణ మరియు జననాలకు సంబంధించి వైద్య నిపుణులు, గర్భవతులైన, పాలిచ్చు, లేదా గర్భం ధరించడానికి ప్లాన్ చేసే వ్యక్తుల కొరకు కొవిడ్-19 వ్యాక్సిన్ సిఫారసు చేస్తున్నారు. గర్భధారణ సమయంలో కొవిడ్-19 వ్యాక్సిన్‌లు సురక్షితం అని డేటా చూపుతోంది. వాస్తవానికి, వ్యాక్సిన్ వేయించుకున్న పేరెంట్ గర్భధారణ మరియు పాలివ్వడం ద్వారా కొవిడ్-19కు విరుద్ధంగా యాంటీబాడీస్‌ని బిడ్డకు అందించవచ్చని కొన్ని అధ్యయనాలు చూపుతున్నాయి. గర్భవతులైన మహిళలు, మరణంతో సహా, కొవిడ్-19 నుంచి తీవ్రమైన అస్వస్థత వల్ల మరణించే ప్రమాదం ఉంది. వ్యాక్సిన్‌లు అత్యుత్తమ సంరక్షణ అందిస్తాయి.

Washington State Department of Health

**DOH 348-799 February 2022** Telugu
ఈ డాక్యుమెంట్‌ను మరొక ఫార్మాట్‌లో కోరడం కోసం, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టం అయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.